విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బందరు ప్రజలకు శుభవార్త

- డిసెంబర్‌లో బందరు పోర్టు పనులకు సీఎం శంకుస్థాపన
- త్వరలోనే వెలువడనున్న అధికారిక ప్రకటన
- ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : బందరు ప్రజలు ఈ నెలలో శుభవార్త వింటారని ఎంపీ బాలశౌరి తెలిపారు.సోమవారం స్థానిక ఎంపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బందరు పోర్టు పనులకు డిసెంబర్ లో సీఎం జగన్ శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన ఉంటుందన్నారు. పోర్టు నిర్మాణం కోసం 5500 కోట్లు ఖర్చు అవుతుందని 4000 కోట్ల వరకు బ్యాంకర్ దగ్గర ఫైనాన్స్ క్లాసిడ్, పర్యావరణ పర్మిషన్స్ కూడా అయిపోతున్నాయి అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి డిసెంబర్లో పో ర్టుకి భూమి పూజ చేస్తారన్నారు గత టీడీపీ హయాంలో చంద్రబాబు పోర్టుకు మోసపూరితమైన శంకుస్థాపన చేశారన్నారు. అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే సీఎం జగన్ పోర్టుకు శంకుస్థాపన చేస్తునట్లు ఆయన అన్నారు. దివి తాలూకా ప్రజల చిరకాల వాంఛ అయిన మచిలీపట్నం టు రేపల్లె రైల్వే స్టేషన్ ప్రభుత్వం ఆలోచన చేసిందని, ప్రస్తుతం మచిలీపట్నం నుంచి రేపల్లె వెళ్లేందుకు 50 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందని ఆయన అన్నారు. మచిలీపట్నంలో ప్రతిష్టాత్మక చేపట్టిన మెడికల్ కళాశాలను వచ్చే సంవత్సరంలో కళాశాల మొదలవుతుందన్నారు 550 కోట్లు ఖర్చుతో ఉన్న ఈ కళాశాల కు 275కోట్లు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, మరో 275 కోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ అందజేయడం జరుగుతుందన్న సెంట్రల్ గవర్నమెంట్ వారు కూడా పర్యవేక్షించడం కోసం త్వరలో మచిలీపట్నం రానున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రొం డి కృష్ణ యాదవ్, బూరగడ్డ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను త్వరగా పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా తదితరులు

విశాలాంధ్ర, మచిలీపట్నం: స్పందన అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల సోమవారం కలెక్టరేట్‌లో స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ స్పందనలో వచ్చిన అర్జీలు పరిష్కారంతో పాటు రీఓపెన్ కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించి రీఓపెన్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఈ శాఖల రీఓపెన్ కేసులపై సమీక్షించాలని కలెక్టర్ జెసికి సూచించారు. స్పందన అర్జీలు సరైన విధంగా పరిష్కరించకపోతే రీఓపెన్ అయ్యే అవకాశం ఉందన్నారు. స్పందన అర్జీలు సక్రమ పద్ధతిలో పరిష్కరించాలని, రీఓపెన్ కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

జగనన్న క్రీడా సంబరాలు 2022 నిర్వహణకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ ముద్రించిన పోస్టర్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో 20, 21 తేదీలలో జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని, క్రికెట్ మినహా మిగతా క్రీడల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఫైనల్‌లో విజేతలకు రూ.50లక్షల నగదు బహుమతి పంపిణీ జరుగుతుందని జిల్లా క్రీడల అధికారి ఝాన్సీ వివరించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ శాఖ ద్వారా మూగ, బధిరుల కేటగిరీలో ఒకరికి నియామక పత్రం కలెక్టర్ అందచేశారు. మన సమాజంలో అందరి సహకారంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం, గుర్తుంచుకుందాం 2030ను అనే పోస్టర్లను స్వచ్ఛందసంస్థ ముద్రించగా కలెక్టర్, జెసిలు విడుదల చేశారు.

ఈ ఏడాది రబీలో దాళ్వా సాగుకు అనుమతి ఇప్పించాలని కోరుతూ బంటుమిల్లి మెయిన్ కాలువ, అనుబంధ కాలువల కింద ఆయకట్టు రైతులు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, కౌలురైతుల సంఘ ప్రతినిధులు గౌరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు స్పందనలో అర్జీ సమర్పించారు. ఇంకా అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం, స్థానిక ఆదర్శనగర్, కోడూరు మండలం జయపురం, కోడూరు మండలం వి.కొత్తపాలెం, ఉంగుటూరు మండలం ఎలుకపాడు నుంచి స్పందనలో అర్జీలు సమర్పించారు. సమావేశంలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ.కిషోర్, డ్వామా పిడి జి.వి.సూర్యనారాయణ, డిపివో నాగేశ్వరనాయక్, డిఆర్‌డిఎ పిడి పి.ఎస్.ఆర్.ప్రసాద్, డీఈవో తాహెరాసుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తే చర్యలు: డీఎస్పీ

మృతదేహాన్ని వాహనంలోకి ఎక్కిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-మచిలీపట్నం: బీచ్‌లో మునిగి మరణించిన బాలుని ఉదంతంలో పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తప్పవని డీఎస్పీ మాసుం బాషా హెచ్చరించారు. మచిలీపట్నం బలరామునిపేటకు చెందిన గోళ్ళ నవీన్‌కుమార్ ఆదివారం మంగినపూడి బీచ్‌లో స్నానం చేస్తుండగా మునిగిపోయాడు. అతని స్నేహితులు సమీపంలోని పోలీసులకు సమాచారం తెలుపగా అక్కడే విధుల్లో ఉన్న ఆర్.పేట ఎస్ఐ, బందరు తాలూకా ఎస్ఐ, మెరైన్ ఎస్ఐ, మెరైన్ సిబ్బంది విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. బాలుడు గల్లంతైన సమాచారాన్ని తలిదండ్రులకు ఫోన్ ద్వారా పోలీసులే తెలియచేశారన్నారు. చీకటి పడే వరకు గాలింపు చర్యలు చేపట్టి మరల ఈరోజు తెల్లవారుజాము నుండి గాలించడం మొదలు పెట్టారన్నారు. పెదపట్నం బీచ్ ఒడ్డుకు బాలుని మృతదేహం కొట్టుకువచ్చిందని స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి వెళ్ళి ద్విచక్రవాహనంపై తీసుకువచ్చే ప్రయత్నం చేశారన్నారు. పోలీసులకు సమాచారం అందడంతో ద్విచక్రవాహనంపై వస్తున్న వారిని ఆపి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసి బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. గాలింపు చర్యలు వేరు వేరు ప్రాంతాల్లో జరగటం వలన పెదపట్నం బీచ్ వద్దకు చేరుకునేందుకు సమయం పట్టిందన్నారు. పోలీసులు సరిగా స్పందించలేదన్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. పోలీసు శాఖ సరైన గాలింపు చర్యలు చేపట్టలేదని, మృతదేహాన్ని తరలించడానికి సైతం వాహనాన్ని ఏర్పాటు చేయలేదని సామాజిక మాధ్యమాల వేదికగా అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. పోలీసుల నుంచి ఎలాంటి వివరణ తీసుకోకుండా పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెదపూడిలో అక్టోబర్ విప్లవ దినోత్సవం

లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల సీపీఐ ఆధ్వర్యంలో కూచిపూడి-పెదపూడి లోని చలసాని కాంచన రావు సీపీఐ కార్యాలయంలో సోమవారం అక్టోబర్ విప్లవ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామర్రు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి దగాని సంగీతరావు పాల్గొని వి. ఐ .లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అక్టోబర్ విప్లవంప్రాముఖ్యతను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల సిపిఐ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వర రావు, మహిళా నేతలు కొండేటి సలోమి, దగాని బుజ్జి, పర్వతం శ్రీలక్ష్మి,పార్టీ సభ్యులు జువ్వనపూడి రవి, ఆలూరి వెంకటేశ్వరరావు, పార్టీ అభిమానిగానున్న కూచిపూడి పంచాయితీ పామర్తి బాల శీను తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడమంటే పరబ్రహ్మాకు సేవ చేసినట్లే..

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అన్నదానం చేయడం పరబ్రహ్మాకు సేవ చేసినట్లేనని మాజీమంత్రి బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. సోమవారం స్థానిక పాండురంగస్వామి గుడికి వచ్చే భక్తుల కోసం చిలకలపూడి సెంటర్ లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బందరు ఎమ్మెల్యే పేర్నినాని మాట్లాడుతూ కార్తీక మాసంలో సముద్ర స్నానాలకు పెద్ద ఎత్తున పలు జిల్లాల నుండి ఇక్కడ రావడం జరుగుతుందన్నారు. భక్తులు స్నానాలు ఆచరించిన పిదప పుణ్యక్షేత్రమైన చిలకలపూడి పాండురంగ స్వామి గుడికి వచ్చిన భక్తులకు కొల్లు రామచంద్రరావు, లక్ష్మీ నాంచారమ్మ జ్ఞాపకార్థం ఆయన కుమారులైన సిటీ కేబుల్ ఎండి కొల్లు శ్రీనివాసరావు, రమేష్ లు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.

మొవ్వలో వరి కోతలకు సిద్ధమవుతున్న రైతులు

కోతల కోసం పొలాల్లో బాటలు తీసిన రైతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని పలు గ్రామాల్లో వరి కోతలు కోసుకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగానే తయారైన వరి పొలాలలో బాటలు తీసి సిద్ధంగా చేసుకున్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే ఈ నెల పదవ తారీకు నుంచి కోతలు మొదలు పెడతామని పలువు రైతులు వెల్లడించారు. ముంజాత నాటిన వరి పొలాలే కాకుండా తక్కువ కాలపరిమితి వరి వంగడాలు సాగు చేస్తున్న పొలాలు సైతం కోతకు తయారైనాయి. రైతులు తమ పొలాలను కోయడానికి గతంలో మాదిరిగా కూలి కాకుండా కాంట్రాక్టు పద్ధతిన కోత కోసికుప్పలు వేసేందుకు ఆసక్తికరపరుస్తున్నారు, అదేవిధంగా యంత్రాలతో కోత కోయించడానికి కూడా ఆలోచిస్తున్నామని రైతులు స్పష్టం చేశారు.

10 నుంచి జగనన్న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ నియోజకవర్గంలోని పలు చోట్ల జగనన్న క్రీడా సంబరాల పోటీలు జరుగుతాయని చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి కోసూరు పూర్ణచంద్రరావు, గరికపాటి మారుతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 10వ తేదీన అవనిగడ్డ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, 11వ తేదీన అవనిగడ్డ గరల్స్ హైస్కూల్లో కబడ్డీ పోటీలు. 15వ తేదీన కోడూరు జడ్పీ హైస్కూల్లో క్రికెట్ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు మరిన్ని వివరాలు కోసం 9492976023, 9848850769 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఖోఖోలో జాతీయ స్థాయికి ఎదిగిన అనిత

విశాలాంధ్ర- పెదపారుపూడి : మండలంలోని ఎలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జి. అనిత ఖోఖో 14 సంవత్సరాలలోపు బాలికల విభాగంలో జరిగిన ఆటల పోటీలలో మండల స్థాయి, నుంచి జిల్లా స్థాయి, అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారిణిగా పేరు తెచ్చుకుంది. జాతీయస్థాయిలో మహారాష్ట్రలోని సతారా జిల్లా పల్తానా గ్రామంలో జరిగిన పోటీలలో పాల్గొన్నది. ప్రశంస పత్రాన్ని పొంది, తిరిగి తమ గ్రామమైన ఎలమర్రు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులచే అభినందనలు, ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అనితను అనేకమంది అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పిఎన్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కప్పలదొడ్డి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు: రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కప్పలదొడ్డి విద్యార్థులు"... ఈనెల ది:06.11.2022 వ తేదీన జరిగిన సబ్ జూనియర్స్ క్యాటగిరి ఫైనల్ సెలక్షన్ లో కప్పలదొడ్డి గ్రామానికి చెందిన క్రీడాకారులు నలుగురు బాలికల విభాగంలో వి. రేవతి, పి. పావని, బాలురు విభాగంలో జి. బాబి, ఎస్. ఫణి కుమార్ లు ఎంపికయ్యారు... ఈనెల11, 12,13 వ తేదీలో ప్రకాశం జిల్లా లో చేవూరులో జరిగే అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మింటన్ పోటీల్లో ఈ నలుగురు పాల్గొనడం జరుగుతుంది. ఒకే గ్రామం నుంచి నలుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాల్లో కార్తీకమాసం వేడుకలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలోని పలు దేవాలయాల్లో కార్తీకమాస వేడుకలు సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన మున్నేరు ఒడ్డున దీప కాంతులతో నదిలో వదిలినారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం వేద పండితులు మధ్యలో తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు దంపతులు పాలకమండ సభ్యులు ఆదిమూల నరసింహారావు కోలా రామారావు ఇంకా పాలకమండ సభ్యులు దేవస్థానం సిబ్బంది ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు కార్తీక్ మాసము అనగానే మహిళలతో నిండుగా నిండే కోటి కాంతులు కార్యక్రమం నిర్వహించారు.

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయండి

- టీడీపీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసినా కొనసాగిస్తున్న అధికారుల తీరు పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ కాలం ముగిసి దాదాపు 6 నెలలు దాటినప్పటికీ, నేటికి కూడా ఆ పాలకవర్గ సభ్యులు ఆ కుర్చీలు వదలట్లేదని ఆరోపించారు. అంతేకాకుండా మేమింకా పదవులలోనే ఉన్నామంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో అతిధిగా పాల్గొంటూ, ప్రభుత్వం నిర్మించే భవనాల శంఖుస్థాపన సమయంలో వేసే శిలాఫలకాలలో సైతం తమ పేర్లను వేయించుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్ లలో దందాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వింత పోకడలు రాష్ట్రంలో ఎక్కడైనా జరుగుతున్నాయా లేక ఒక్క అవనిగడ్డ నియోజకవర్గంలోనే జరుగుతున్నాయో అర్థం కావడం లేదని అన్నారు. నియోజకవర్గంలోని అధికారులకు సైతం మార్కెట్ కమిటీ పదవీ కాలం ముగిసిపోయింది అని తెలిసినప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమాలలో సభా వేదికల పైకి పిలవడం, శిలాఫలకాలలో వారి పేర్లు రాస్తున్నారని ఆరోపించారు. బాధ్యతగల అధికారులు ఇటువంటి పనులు చేయడం తగదని, సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరినట్లుగా వివరించారు. ఇకనైనా దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహనారావు, వాసు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం సామాజిక నేరం

- డివిజన్ ఈఈ రాంబోట్లు
- అదనపులోడు, విద్యుత్ చౌర్యం చేసిన వినియోగదారులకు రూ.7.15 లక్షల జరిమానా

విశాలాంధ్ర- ఘంటసాల: చౌర్యం సామాజిక నేరమని, అదనపులోడు చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని విద్యుత్తు శాఖ ఉయ్యూరు డివిజన్ ఈఈ సిహెచ్ రాంబొట్లు తెలిపారు. ఘంటసాల మండలంలో విద్యుత్తు వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాల పై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ ఏఈ పి.రవి కుమార్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్తు అదనపులోడు వాడుతున్న వినియోగదారుల నుంచి రూ.5.15 లక్షలు, విద్యుత్తు చౌర్యంకు పాల్పడుతున్న ఆరుగురు నుంచి రూ.2లక్షల చొప్పున మొత్తం రూ.7.15 లక్షల జరిమానా విధించినట్లు చెప్పారు.

ఐవీఎం సేవలు అభినందనీయం

- తహసీల్దార్ గోపాలకృష్ణ

విశాలాంధ్ర -చల్లపల్లి : ఇండియా విలేజ్ మిస్టరీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రశంసించారు. మండల పరిధిలోని పురిటిగడ్డ గ్రామానికి చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కోమల థియేటర్ ఎదురుగ, వికాసకేంద్రం వెనుక గుడారాలలో నివసిస్తున్న 70 నిరుపేద కుటుంబాలవారికీ రూ లక్ష యాభై వేలు విలువచేసే నిత్యవసర సరుకులను తహసీల్దార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఐ వి ఎం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ వేములపల్లి సురేష్ ప్రతినెల నిరుపేద కుటుంబాలకు బియ్యము, నిత్యవసర సరుకులు అందిస్తూ వారి దాతృత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. కరోనా ప్రారంభంలో వీరి స్థితిగతులు తెలుసుకొని అప్పటినుండి క్రమం తప్పకుండా ప్రతి నెల వీరికి నిత్యవసరాలు అందిస్తూ అండగా ఉండటం గొప్ప విషయం అన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు రావాలని కోరారు. వీరిలో ఎవరికైనా రైస్ కార్డు లేకపోతే ప్రభుత్వం తరఫున రైస్ కార్డు వచ్చే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు మెరుగైన చికిత్స అందించండి: ఎస్పీ

విశాలాంధ్ర, మచిలీపట్నం: విధినిర్వహణలో ప్రమాదానికి గురైన కానిస్టేబుల్ జగ్గయ్యకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా ఎస్పీ పి.జాషువా అధికారులను ఆదేశించారు. చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గౌరిపర్తి జగ్గయ్య విధినిర్వహణలో భాగంగా లక్ష్మీపురం నుండి చల్లపల్లి వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న తరుణంలో రాంగ్‌రూట్‌లో వస్తున్న సైక్లిస్ట్‌ను తప్పించబోయి సడన్‌బ్రేక్ వేశాడు. అదుపుతప్పి పడిపోయిన జగ్గయ్య తల వెనుకభాగం, ముందు భాగం, కంటిపై తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జాషువా అతనికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే అంబులెన్స్‌లో మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్‌కు తరలించగా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్‌బ్రాంచి డీఎస్పీ భరత్‌మాతాజీ, చల్లపల్లి ఇనస్పెక్టర్ బి.బి.రవికుమార్‌లు వైద్యపరీక్షలను పర్యవేక్షించారు. వైద్యులు పరీక్షించిన తరువాత మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించాలని సూచించటంతో సిఐ రవికుమార్ వెన్నంటే ఉండి విజయవాడ తరలించారు.

రష్యా విప్లవం ప్రపంచ మార్గదర్శనం

విశాలాంధ్ర-గన్నవరం : రష్యా విప్లవం 105 సంవత్సరాలు కావటం వలన నిజమైన అధికారం ప్రపంచంలో దక్కింది. రష్యా విప్లవం వచ్చి 105 సందర్భంగా గన్నవరం సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ రష్యా విప్లవం ప్రపంచ మార్గదర్శనం అని, కామ్రేడ్ లెలిన్ నాయకత్వంలో జరిగిన విప్లవం విజయవంతం కావడంతో నిజమైన అధికారం ప్రజలకు దక్కిందని అన్నారు. ఈ అక్టోబర్ విజయని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నరు. సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ సోవియట్ విప్లవం సమాజానికి నాంది పలికింది అన్నారు. దోపిడినుండి విముక్తి కల్పిస్తు శ్రామిక పీడిత ప్రజల్లో ఆశను విశ్వాసం కలిగించి దన్నారు. ప్రపంచ దేశాలతో సోషలిస్టు వ్యాప్తి చెందినది అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మయ్య, కట్టవరపు విజయరావు, ఎన్ శంకరవు, శేషగిరిరావు,ఆర్ రాజేష్, తాటి శివరామ కృష్ణ,సామాల విజయ్,సీహెచ్ వెంకటేశ్వరవు, నాగేశ్వరవు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య ఎన్‌జీ రంగా జయంతి

ఎన్‌జీ రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, జాతీయ రైతు నాయకులు ఆచార్య ఎన్జీ రంగా 122 వ జయంతి వేడుక లను సోమ వారం ఘనంగా జరుపు కున్నారు. స్థానిక గాంధీ క్షేత్రంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎన్జీ రంగా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎన్జీ రంగా సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, గాంధేయవాది, రైతుకూలీ నాయకులు, ఆంధ్రోద్యమ నాయకులు, ప్రజాస్వామ్యవాది, మాజీ పార్లమెంటు సభ్యులు, ఆచార్య ఎన్.జి.రంగా గాంధీజీ అనుచరుడిగా విశ్వశాంతి స్థాపనే లక్ష్యంగా పనిచేసారన్నారు. రైతు సంక్షేమం దిశగా వారి కృషి మరువలేనిదని, అందరికీ ఆహారం అందించేందుకు ఆరుగాలం శ్రమించే అన్నదాతల సంక్షేమం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం ద్వారా ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, పుల్లగోరు రాజేంద్రరావు, బండే రాఘవ, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వెంకటరత్నం

- మాజీ ఉప సభాపతి బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-ఘంటసాల: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఘనత కీ.శే.వెంకటరత్నం (మాస్టారు) అని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఘంటసాలలో బండి వెంకట రత్నం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులైన ఆయన సతీమణి బండి పద్మావతి , కుమారులు బండి విష్ణువర్ధనరావు , బండి పరాత్పరరావు (పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు) లకు ధైర్యం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఆయన చేసిన కృషి అనితర సాధ్యమని, ఆయన ఎంతో మంది విద్యార్థులకు విద్యనందించి వారికి బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వెంకటరత్నం (మాస్టారు) అన్నారు. మాస్టారు మరణం ఆయన కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయనతో పాటు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకటరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

రైతు బాంధవుడు తాతా మాధవరావు ఇక లేరు

విశాలాంధ్ర-పెడన : ప్రముఖ ఆదర్శ రైతు అజాత శత్రువు తాతామాధవరావు(90) ఇకలేరు. రైతు బంధువునిగా ఆయనకు మండలం లో పేరు ఉంది. వ్యవసాయంలో ఆదర్శ రైతుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. రామరాజు ఛానల్ కు ఆయన దత్తపుత్రుడు. ఈ ఛానల్ పరిధి లో ఉన్న వందలాది ఎకరాల ఆయకట్టుకు ఆయన ఆదర్శనీయుడు. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయంలో సలహాలు సంప్రదింపులు ఇస్తూ అధిక దిగుడులు రావడానికి కృషి చేశారు. నిబద్ధతతో కూడిన జీవనశైలి వల్ల 90 సంవత్సరాలు వరకు జీవించారు. 1933 జూలై ఎనిమిది న మాధవరావు జన్మించారు. ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఆయనకు. జింజేరు గ్రామానికి చెందిన మాధవరావు వ్యవసాయంలో అప్పట్లోనే ఆధునిక పద్ధతులను అనుసరించారు. కొత్త రకం విత్తనాలను సాగు చేయాలన్నా ఆధునిక వ్యవసాయ పనిముట్లు రైతులకు పరిచయం చేయాలన్నా ఈ ప్రాంతంలో ఆయనే మొదటి వ్యక్తి. కనుసైగతో ఈ ప్రాంతంలో రాజకీయాన్ని కూడా శాసించారు. తొలుత కాంగ్రెస్ పార్టీలో అప్పటి శాసనసభ్యులు పిన్నింటి పమిడేశ్వరావు కు ముఖ్య అనుచరు నిగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో అంకెం.ప్రభాకర రావు గెలుపు కోసం కృషి చేశారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో కాగిత వెంకటరావుకు ఆయన అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు తాత బ్రహ్మ విష్ణు మహేశ్వర రావు ప్రస్తుతం నందమూరు సొసైటీకి అధ్యక్షులుగా ఉన్నారు.

అవినీతి రహిత భారతదేశంగా తీర్చిదిద్దాలి



విశాలాంధ్ర - ఘంటసాల: అవినీతిని నిర్మూలించాలంటే విద్యార్థి దశ నుంచి అలమరుచుకోవాలని శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏపీపీ భువనేశ్వరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజిలెన్స్ ఎవేర్నెస్ 2022-23 లో భాగంగా అవినీతి రహిత భారత దేశం కొరకు అవగాహన కార్యక్రమం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం వారిచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకాకుళం నందు ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని బాల్యం దశ నుంచి అవినీతిని నిర్మూలించేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు ఉపమానాల ద్వారా అందించాలన్నారు. పౌర ప్రతిజ్ఞ ,మొక్కలు నాటడం,క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. బ్యాంక్ సిబ్బంది మెహెర్ ప్రసాద్, ప్రసాద్,పాఠశాల ,ఉపాధ్యాయులు పి శివ కోటేశ్వర రావు,గంగాధరరావు ,టి.శ్రీ కృష్ణమ్మ, బి.మాధవి,బి యన్ వి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కవులు సామాజిక సమస్యలపై గళం విప్పాలి

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : కవులు సమాజంలోని సమస్యలను పరిష్కరిం చేందుకు తమ గళం విప్పాలని దిశ డి.ఎస్.పి రాజీవ్ కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్ మాస పత్రిక వార్షిక పురస్కారాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 50 మంది కవులు, కవయిత్రులను సత్కరించారు. స్థానిక బెల్ కంపెనీ ఉద్యోగుల సంఘ మందిరంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలోపలువురు కవులు పద్యకవితలు చదివారు.

ప్రమణ కవి రాధిక అధ్యక్షత వహించిన ఈ వార్షిక పురస్కార సభలోగోపురాజీవ్ కుమార్ తెలుగు భాషలో ఎంతో లాలిత్యం ఉందన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి

విశాలాంధ్ర-ఏ కొండూరు : జగనన్న మూడున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలి గడ్డ రక్షణ నిధి అన్నారు. సోమవారం ఏ కొండూరు మండలంలోని రామచంద్రపురం గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని పేర్కొన్నారు. అలానే జిల్లా పరిషత్ హై స్కూల్లో దాతలు సహాయంతో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతి రావు పులే విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్యా గానియ ఎంపిపి కలసాని నాగ లక్ష్మీ వైస్ ఎంపిపి గుంటక శివరెడ్డి సర్పంచ్ మచ్చు సీతయ్య కుక్కల వైకుంఠరావు కోట పుల్లారావు మాజీ జెడ్పీటీసీ పాలెం ఆంజనేయులు ఎమ్ వెంకటేశ్వరావు వార్డు సభ్యులు పంచాయతి సెక్రటరీ శోభన్ బాబు సచివాలయ కార్యదర్శి ఎం నాగబాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మి సచివాలయ సిబ్బంది వాలింటర్లు డ్వాక్రా సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అక్టోబరు విప్లవ విజయోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : రష్యన్ విప్లవ దినోత్సవం సందర్భంగా సీతారామపురం సీపీఐ 24వ డివిజన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ సహాయ కార్యదర్శి జి. వెంకట్రావు అరుణపతాకాన్ని ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ1917లో రష్యాలో అక్టోబర్ విప్లవం విజయవంతమై ప్రపంచంలో ప్రప్రధమ సోషలిస్టు రాజ్యం ఏర్పడిందని తెలిపారు. ఈ మహత్తర విప్లవానికి వీఐ లెనిన్ నాయకత్వం వహించి విజయవంతం చేశారని చెప్పారు. విప్లవం విజయవంతమై 105 ఏళ్ళు గడిచిందన్నారు. అక్టోబర్ విప్లవం విజయవంతం కావడంతో నిజమైన అధికారం ప్రజలకు దక్కిందన్నారు. ముఖ్యంగా కార్మికులకు, కర్షకులకు విముక్తి కలిగిందన్నారు. అక్టోబర్ విప్లవ విజయోత్సవాన్ని ప్రపంచమంతా కార్మికవర్గం నేడు నిర్వహించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మొగడ కరుణాకర్, డివిజన్ సభ్యులు రంగా, రమణ, దాసరి వెంకటేశ్వరరావు, శ్రీను, రాంబాబు, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, పాపినాయుడు, యూత్ నాయకులు లాల్, సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గగుడి మూసివేత

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఈనెల 8వ తేదీ మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆరోజు ఉదయం 8 గంటలకు మూసివేసి తిరిగి రాత్రి 7 గంటలకు తెరుస్తారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హెూమం, నవగ్రహ శాంతిహెూమం, రుద్రహెూమాలే నిర్వహిస్తారు. ఆర్జిత సేవలను రద్దు చేశారు. బుధవారం యథావిధిగా దర్శనాలు, ఆర్జిత సేవలు కొనసాగుతాయి.

ఆర్యవైశ్యులకు గర్వకారణం గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆర్యవైశ్యులలో బహుముఖ ప్రజ్ఞ లను సొంతం చేసుకున్న వేముల హజరత్తయ్య గుప్తా వంటి మహనీయులు ఉండటం వైశ్య జాతికే కాక దేశానికే గర్వకారణమని పలువురు వైశ్య శ్రేష్టులు పేర్కొన్నారు. హిందూపూర్ లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా కాన్ఫరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరైన గుప్తాను ఘనంగా సత్కరించారు. వివిధ స్థాయి నాయకులు గుప్తా ప్రతిభా విశేషాలను తెలుపుతూ ఒక వ్యక్తి పెక్కు రంగాలలో రాణించడం పూర్వజన్మ సుకృతం అని, అలుపెరుగకుండా గుప్తా చేస్తున్న కార్యక్రమాలు,సేవలు అభినందనీయంగా నిలుస్తాయని అన్నారు. హాజరైన వారికి గుప్తా దిశా నిర్దేశం చేస్తూ ప్రేమ, ఆప్యాయతలే ఎవరినైనా అందరితో మమేకం చేస్తాయని అన్నారు. దానగుణం,ధర్మ గుణం అనేవి మానవ జన్మకు సార్ధకత చేకూరుస్తాయని, నవ్వుతూ నవ్విస్తూ అనురాగంతో సేవలను అందించాలని,అప్పుడే ఆర్తుల మదిలో స్వాంతన కలుగుతుందని అన్నారు. శాశ్వత ప్రాతిపదిక పై అందించే సేవలు బహుళ ప్రయోజనం కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కట్టా అమర్ అధ్యక్షునిగా వహించగా ఆయన సతీమణి కృష్ణవేణి జ్యోతి ప్రకాశనం చేశారు. సదస్సుకు అంతర్జాతీయ నాయకులు సంతోష్, దాసా సందేష్,శేషు కుమార్ తదితరులు హాజరయ్యారు.

షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఊసల సురేఖ, కార్యదర్శిగా శ్రావణి, కోశాధికారిగా గంట రవి కిషోర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది పోకతోట శివ కృష్ణ, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ నుంచి ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు హాజరయ్యారు. కృష్ణాజిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి పరిశీలకుడిగా వ్యవహరించారన్నారు.

రాష్ట్రస్థాయి సెపెక్ తక్రా పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 12 నుంచి నంద్యాలలో జరుగనున్న రాష్ట్రస్థాయి సెపెక్‌తక్రా పోటీలకు కృష్ణాజిల్లా జట్లను జిల్లా కార్యదర్శి ఎమ్.పవన్‌కుమార్ ప్రకటించారు. ఈ జట్టును కృష్ణాజిల్లా సెపెక్ తక్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఎంపికయిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా జిల్లా కార్యదర్శి ఎం పవన్ కుమార్ వ్యవహరించారని వివరించారు.

జూనియర్ బాలుర జట్టు : జె.సాయి శివ ధనుష్, పి.తరుణ్, బి.జీవన్, ఏ. మోహిత్ సాయి, జె. రాముడు

బాలికల జట్టు: ఎస్. ప్రియాంక, వి. లక్ష్య, టి. మౌనిక, కె. వసంత మాధురి, పి. తేజ్ కళ

గురుకుల సిబ్బందిపై చర్యలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో బాలిక అదృశ్యమైన ఘటనకు సంబంధించి గురుకులం విభాగం సంయుక్త కార్యదర్శి హేమలత చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు ఫోన్లు అందుబాటులో ఉంచటం, బయటివ్యక్తులతో మాట్లాడేందుకు సహకరించటం, సరిగా కాపలా విధులు నిర్వర్తించని విషయాలను ఆమె తీవ్రంగా పరిగణించారు. పాఠశాలలో కాపలా విధులు నిర్వర్తిస్తున్న భూక్యా మోత్యా, మొగిలి రాణి, ఎ.జ్యోతి అనేవారిని విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆమె ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామని పాఠశాల ప్రిన్సిపల్ బీఎస్.స్వర్ణలత తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: పట్టణంలోని 4వ సచివాలయం 12వ వార్డ్ ధనంబోర్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలను ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలోనే పరిష్కరిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను.ఈ సందర్భంగా ఉదయభాను గారు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అని, అవినీతికి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా బటన్ నొక్కి డెబిట్ ద్వారా లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నారని తెలిపారు,దీని ద్వారా రోజుల తరబడి అధికారుల చుట్టూ లబ్ధిదారులు తిరగకుండా పారదర్శకమైన పాలనను అందించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు అదేవిధంగా స్థానికులు పలు సమస్యలను నా దృష్టికి తీసుకొనిరాగా పైపులైను మరియు బోర్లు మరమ్మతులు,డ్రైన్లు ఏర్పాటుకు సంబంధిత అధికారులను తెలిపి,త్వరితగతన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే నిరంతరం వెలుగుతున్న వీధిలైట్లు పరిశీలించడంతో అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యుత్ను వృధా చేయకుండా రాత్రి మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీ ప్రసాద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు మునిని రాజ్యలక్ష్మి,బద్దు నాయక్, షేక్ మొహిద్దీన్, ఉప్పెలి అఖిల్, మాజీ కౌన్సిలర్ మారిశెట్టి కోటేశ్వరరావు,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మల్లెంపుడి శివ, రమిశెట్టి అప్పారావు,మల్లెంపూడి తిరుపతిరావు, గొట్టిపాళ్ల బసవయ్య, కటంరాజు, అరెపల్లి గుణ,షైక్ ఆశిఫ్,రంగిశెట్టి సాయి,కటరి గోపాల కృష్ణ, శుంకర కేశవ,దారెల్లి రాజు,కనపర్తి నాగేశ్వరరావు,కనపర్తి సత్యం బాబు,షైక్ మీరా,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలకు పరిష్కారం చూపాలి

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందనలో అర్జీలను అధికారుల నిశితంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరును కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో 73 వినతులు నమోదు కాగా వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందినవి-29, పోలీస్-12, యంఎయుడి, వైద్య ఆరోగ్య ఒక్కొక్క శాఖ సొప్పున-7, పంచాయితీ రాజ్-3, విద్య-2, దేవాదాయ శాఖ-2, ఉపాధి కల్పన-2, ఏపీఎస్‌పీడీసీఎల్-2, వివిధ శాఖలకు సంబంధించి-7 అర్జీలు నమోదయినట్లు తెలిపారు. కలెక్టర్ పరిధిలోని వాటిని కలెక్టరు తక్షణమే పరిష్కరించగా కొన్నింటిని విచారించి పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని మండల తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీవోల కార్యాలయం నుండి స్పందన కార్యక్రమాన్ని వర్చువల్ (ముఖాముఖి) ద్వారా మండల స్థాయి అధికారులతో అర్జీదార్ల వినతులను ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతీ అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వాటిపై నిర్లక్ష్యంగా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలకు సత్వరమే మంచి సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు విస్మరించరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని దీనిపై ప్రతీవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ప్రత్యేకంగా సమీక్షిస్తున్నార న్నారు. స్పందన పోర్టల్లో గడువు తీరిన అర్జీలు ఉండరాదని, 48 గంటల్లో పరిష్కరించాల్సిన వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. మూడు, వారం, నెల రోజుల గడువులో పరిష్కరించాల్సిన అర్జీలను గడువు దాటే వరకు ఉంచరాదన్నారు. మండల స్థాయిలో అధికారులు సక్రమంగా పనిచేయకపోవడంతోనే అధిక స్థాయిలో అర్జీలు పునరావృతం అవుతున్నా యని అన్నారు. ముఖ్యంగా న్యాయస్థానాలకు సంబంధించిన కేసులకు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర వివరాలను కోర్టుకు పంపాలని, తుది తీర్పు వెలువడిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని తద్వారా అర్జీదారుల్లో సంతృప్తి పెరుగుతుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డీఆర్‌వో కె.మోహన్ కుమార్, అసిస్టెంట్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్.రామలక్ష్మి, ఖతీఫ్ కౌసర్ బానో, డ్వామా పీడీ జె.సునీత, డీఈవో సీవీ రేణుక, ఐసీడీఎస్ పీడీ ఎం.ఉమాదేవి, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి కె.అనురాధ, డీఎస్‌వో పీ.కోమలి పద్మ, హౌసింగ్ పీడీ శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన కామ్రేడ్ 'సీఎస్ రావు'

సీఎస్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-తిరువూరు: ఎంప్లాయీస్ యూనియన్ తిరువూరు డిపో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు గా బాధ్యతలు నిర్వర్తించి కార్మికుల సంక్షేమానికి విశేష సేవలందించిన కామ్రేడ్ చిగురుబత్తుల సర్వేశ్వరరావు సంతాప సభ స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ కార్యదర్శి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పసుపులేటి వెంకయ్య సంఘ నాయకులతో కలిసి సిఎస్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్టిసిలో కండక్టర్‌గా తిరువూరు డిపో నందు జాయిన్ అయిన దగ్గర నుండి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యునిగా వుంటూ తనిఖీ అధికారిగా వివిధ పదోన్నతులు పొందడమే కాకుండా యూనియన్ అభివృద్ధికి సర్వేశ్వరరావు విశేష కృషి చేశారని వెంకయ్య అన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సహాయ కార్యదర్శి బొమ్మదేవర రవిచంద్ర మాట్లాడుతూ డిపో కమిటీ కోశాధికారిగా, కార్యదర్శిగా, డిపో అధ్యక్షుడుగాను, వర్కింగ్ ప్రెసిడెంట్ గాను పనిచేసి నిరంతరం కార్మికుల సేవలో నిమగ్నమయ్యారన్నారు. సీపీఐ నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు మాట్లాడుతూ మంచితనానికి మారు పేరు సిఎస్ రావు అని నిగర్వి, స్నేహ శీలి, అజాత శత్రువు అని,అలాంటి మంచి మనిషి అకాల మరణం ఆర్.టి.సి.ఉద్యోగులకు తీరని లోటు అన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎం వి కె రావు మాట్లాడుతూ కార్మికులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ, అందరి సమస్యలు తనవిగా భావించి పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన పవిత్రాత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ మాజీ కార్యదర్శులు కె.రామచంద్రుడు, గోదా పుల్లయ్య, తిరువూరు డిపో ఆఫీస్ సుపరినెంట్ యమ్ వీరయ్య, ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యదర్శి కెవిరావు, వెటర్నరీ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవ, రిటైర్డ్ సంఘం నాయకులు కెపి రంగారావు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆర్టిసి ఉద్యోగులు, సిపిఐ నాయకులు, సిఎస్ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చలసాని నగర్‌లో నూతనంగా 2 స్థూపాల స్థాపన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రష్యన్ 105వ విప్లవ దినోత్సవం సందర్భంగా చలసాని నగర్ 17, 18 డివిజన్లలో ఆయా డివిజన్ సీపీఐ శాఖల ఆధ్వర్యంలో నూతనంగా స్థాపించి రెండు స్తూపాలను నాయకులు సోమవారం ఆవిష్కరించారు. 17వ డివిజన్‌లో సీపీఐ నాయకులు షేక్ మస్తాన్ స్తూపాన్ని ఆయన కుమారులు మదార్, బాజి, కరిముల్లా సహకారంతో నిర్మించారు. 17వ డివిజన్ సీపీఐ కార్యదర్శి సయ్యద్ సుభానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్తూపాన్ని సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, 17, 18డివిజన్‌ల ఇన్ ఛార్జ్ సంగుల పేరయ్య ఆవిష్కరించారు. 18వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ నాయకులు షేక్ దరియా హుస్సేన్ స్తూపాన్ని సీపీఐ సీనియర్ నాయకులు జల్లి చిన్నారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం 18వ డివిజన్ సీపీఐ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంగుల పేరయ్య ప్రసంగిస్తూ రష్యన్ విప్లవం యొక్క అంశాన్ని వివరించారు. షేక్ మస్తాన్ కమ్యూనిస్టు పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తొలత షేక్ మస్తాన్ స్థూపం వద్ద నుండి కమ్యూనిస్టుపార్టీ నాయకులు చలసాని నగర్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించి అమరవీరుల, మృతవీరుల స్తూపాల వద్ద అరుణ పతాకాలను ఎగురవేశారు. అమరవీరులు, మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలతో రష్యన్ విప్లవ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు గుంజా గోపాలం, షేక్ బాబూలాల్ తధితరులు సీపీఐ నాయకులు చేసిన త్యాగాలు, పార్టీ అభివృద్ధికి చేసిన కృషి తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 17, 18వ డివిజన్ సహాయ కార్దర్శులు గుంజా క్రాంతికుమార్, గంగవరపు వెంకటకొండారెడ్డి, 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, బ్రాంచి కమిటీ సభ్యులు షేక్ నజీర్, వేముల శ్రీను, కుంభా దుర్గారావు, మహంకాళి జగన్నాధం, దారా దాసు, ఆటోరిక్షా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు యర్రా రాములు, పార్టీ సభ్యులు సంగుల నాగబాబు, మేడిబోయిన వెంగళరావు, కూరాకుల రవి, జెల్ది బాబురావు, చింతపల్లి బాలరాజు, కూరాకుల మునేష్, జెల్ది వెంకటేశ్వరరావు, తోట ప్రవీణ్, దారా మల్లేశ్వరరావు, ఉస్తేల రాహేల్‌బాబు, దేరంగుల రాజు, నాగపోగు నాగరాజు, మాలపోలు మురళి, అప్పలరాజు, కొంపెల్లి శ్రీను, మణి, ఝాన్సీ పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు తధితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వీఎంసీ పరిధిలో వార్డు వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని వివిధ డివిజన్ల లో కాళీగా ఉన్న 242 వార్డు వలంటీర్ పోస్టుల ఎంపికకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 18 ఏళ్లు నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 13వ తేదీలోపు అందేలా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు వీఎంసీ అదనపు కమిషనర్ లేదా వార్డు సెక్రటేరియట్ స్పెషల్ ఫోన్ నెంబర్ 8185933187లో సంప్రదించాలని తెలిపారు.

చేనేత, హస్తకళాకారులను ప్రోత్సహించాలి

- నాబార్డు సీజీఎం ఎం.ఆర్. గోపాల్ చేనేత

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట) : హస్తకళాకారులకు ప్రోత్సాహం అందించాలని నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్ మెంట్) రీజనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్. గోపాల్ అన్నారు. నాబార్డు ఆర్థిక సహకారంతో నేస్తం రూరల్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ సొసైటీ నిర్వహణలో ఎం.జి.రోడ్డులోని పి.వి.పి.మాల్ లో స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమంలో భాగంగా చేతి వృత్తి కళాకారుల స్టాల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎం.ఆర్. గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ఉ త్పత్తులను ప్రతి ఒక్కరికీ అందించడంతో పాటు చేతి వృత్తి కళాకారులకు వారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు నాబార్డు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోనే తొలిసారిగా 'స్టాల్ ఇన్ మాల్' అనే వినూత్న పథకం ద్వారా వివిధ మాల్‌లో మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం స్టాలు ఏర్పాటుచేయించామని వీటికి నాబార్డు సహకారం అందిస్తుందన్నారు. 90 రోజుల పాటు ఈ ప్రదర్శన వివిధ స్టాల్స్ నిర్వాహకులకు అవకాశం ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల వారు ఇక్కడ స్టాల్స్ ఏర్పాటుచేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, చేనేత వస్తువులు, ఆర్టిఫిషియల్ జ్యూయలరీ, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్ ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మిలింద్ చౌసాల్కర్, నేస్తం రూరల్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ సొసైటీ సీఈవో వి.సురేష్, డైరెక్టర్ వి.నందిని, అసిస్టెంట్ మేనేజర్ జె.జయరాజు, మీనాక్షి హ్యాండీక్రాఫ్ట్ నిర్వాహకులు మీనాక్షి పాల్గొన్నారు.

ప్రథమ ఉరుసు మహోత్సవానికి భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని చీమలపాడు బాబే ఆస్థాన అతాయో మొహమ్మద్ తాజ్ ఖాధిరియ దర్బార్లో అలుపెరుగని అన్నదాత మహమ్మద్ అతవుల్ల షరీఫ్ షా తాజ్ ఖాద్రి బాబా ప్రథమ ఉరుసు మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆధ్యాత్మిక వారసుడు ఏ ఎమ్ టి కె దర్బార్ రెండవ పీఠాధిపతి సజ్జద నషీన్ మహమ్మద్ ఖాజా మోహిద్దిన్ షా తాజ్ ఖాదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎం టీకే దర్బార్ ఆధ్వర్యంలో ఈనెల 8, 9 పదవ తేదీల్లో నిర్వహించేందుకు బాబా దర్గాను రంగురంగులతో విద్యుత్ దీపాలంకరణతో ఎనిమిదవ తేదీ శుద్ధి స్నానం తొమ్మిదిన గంధం షరీఫ్ పదవ తేదీన దీపారాధన చేస్తారని ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్ ఎండి ఖాదర్ బాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

మినీఫిష్ రీటైల్ అవుట్‌లెట్ల స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మినీఫిష్ రీటైల్ అవుట్‌లెట్ల ఏర్పాటుకు స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. మన చేప-మన ఆరోగ్యం(ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్ర) ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం కింద జిల్లాలో మత్స్య ఉత్పత్తులు, అమ్మకాలు నిర్వహించేలా స్థానిక మార్కెటింగ్‌ను ప్రోత్సహించడంలో భాగంగా చేపల విక్రయదారులకు చేపల దుకాణాలను ఏర్పాటుకు మినీ ఫిష్ రీటైల్ అవులెట్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థల కేటాయింపుపై సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జేసీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ, మత్స్య, పశు సంవర్ధక, మార్కెటింగ్, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, పర్యాటక శాఖ అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చేపల దుకాణాల్లో అమ్మకాలు నిర్వహించేందుకు 168 మంది లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. అయితే మినీఫిష్ రీటైల్ అవులెట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలను అన్ని శాఖల సమన్వయంతో త్వరితగతిన గుర్తించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. స్థానికంగా చేపల వినియోగం పెంచి ఎగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మీని ఫిష్ రీటైల్ అవుట్‌లెట్లను ప్రోత్సహించాలన్నారు. ఆయా అవుట్‌లెట్ షాపులకు నాణ్యమైన చేపలు వంటి మత్స్య ఉత్పతులను సరఫరా చేయడానికి మత్స్య కారులను ప్రోత్సహించాలన్నారు. ఆక్వారైతులకు లాభదాయకమైన మార్కెట్‌ను కల్పించి, వినియోగదారులకు తక్కువ ధరలకు నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కొత్తగా మినీఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్లను తీసుకువచ్చి మన చేప-మన ఆరోగ్యం కింద ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ డీడీ ఎ.నాగరాజా, సహాయ సంచాలకులు సిఎస్ చక్రాణి, పశుసంవర్ధక శాఖ జేడీ విద్యాసాగర్, ఆర్టీసీ డీసీ టీఎం.భషీర్ అహమ్మద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

వెంకట కృష్ణ   నాగుల్ మీరా

విశాలాంధ్ర-తిరువూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరిం చాలని బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ తిరువూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మీనుగు వెంకటకృష్ణ, ఎస్ కే నాగుల్ మీరాలు డిమాండ్ చేశారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్లో నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇతర పథకాలకు మళ్లించిన రూ. రెండువేల కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే కార్మికుల సంక్షేమ నిధి ఖాతాలో జమ చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లన్నింటిని పరిష్కరించాలని, ఇసుక, కంకర, సిమెంట్, ఐరన్, ఇతర ఎలక్ట్రికల్, ఫైబర్, పెయింటింగ్స్ ధరలు తగ్గించాలని వంటి భవన నిర్మాణ సామగ్రి ధరలను తగ్గించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, వితంతు, వికలాంగ, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

ఎక్సెల్ ప్లాంట్‌ను సందరి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సింగ్ నగర్ నందలి ఎక్సెల్ ప్లాంట్‌ను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ఎంట్రన్స్ గేట్లు మూడు చోట్ల ఏర్పాటు చేయటంతో పాటు ప్లాంట్ ఆవరణలో చెత్త తరలించు వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అక్కడ ఇంటర్నల్ రోడ్లు పనులను చేపట్టాలని, వాహనముల సర్వీసింగ్ ర్యాంప్‌ను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటితో పాటు ఎక్సెల్ ప్లాంట్ కంపౌన్ వాల్ పనులు వేగవంతం చేయాలని సూచిస్తూ, ప్లాంట్ ఆవరణలో శానిటరీ ఆఫీసు బిల్డింగ్, స్టోర్‌రూమ్, డ్రైవర్స్ టాయిలెట్స్(రెస్ట్ రూమ్) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ ఆవరణలో అవసరమయిన ప్రదేశాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలన్నారు. అందరు శానిటరీ ఇనస్పెక్టర్లు విధిగా వారి వారి వార్డ్‌ల్లో కొబ్బరి బొండాల వ్యాపారులకు వివరించి విధిగా ముక్కలు చేసిన బొందాలను మాత్రమే ప్లాంట్‌కు తరలించునట్లుగా చూడాలని ఆదేశించారు. చెత్తతో పాటుగా కాకుండా చెట్ల కొమ్మలను వేరుగా ప్లాంట్‌లో ఉడ్ ఛాపర్ మిషన్ ప్లాంట్‌లో అందజేయాలని సూచించారు. ప్లాంట్ ఆవరణలో పలు సమస్యలను గుర్తించిన కమిషనర్ వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారిచేశారు. ఈ పర్యటనలో ఈఈలు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, శ్రీనివాసు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై వైభవంగా కోటి దీపోత్సవం

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : ఇంద్రకీలాద్రిపై కోటి దీపోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం.. అర్జునవీధిలో భక్తులు దీపాలు వెలిగించారు. అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈవో డీ భ్రమరాంబ, దేవినేని అవినాష్, ఎదురుగా ఏర్పాటుచేసిన అఖండ జ్యోతికి దీప ప్రజ్వలనచేసి కోటి దీపోత్సవాన్ని ప్రారంభించారు. మల్లేశ్వరస్వామి ఆలయం ప్రాంగణం, ఘాట్ రోడ్డులో భక్తులు దీపాలు వెలింగించారు.

వారంరోజుల్లో రహదారి విస్తరణకు చర్యలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుంచి ప్రభుత్వాసుపత్రికి వెళ్లే మార్గం విస్తరించేందుకు చర్యలు చేపట్టామని విస్సన్నపేట తహశీల్దారు కె.లక్ష్మి తెలిపారు. ఈ మార్గంలో ఆక్రమణలు పెరిగి, 108 వాహనం సైతం వెళ్లేందుకు జాప్యం నెలకొనటంతో ఈ చర్యలు చేపట్టామన్నారు. మరో వారంరోజుల్లో రహదారి ఆక్రమణలు తొలగించనున్నామని ఆమె వివరించారు.

దస్తావేజు పోయినది
కృత్తివెంటి శ్యామలా దేవి
W/o. కృత్తివెంటి విజయకుమార్ (లేటు)
విక్రయ దస్తావేజు నెంబరు 2074/1997 రు. వారం క్రితం విజయవాడ, అయోధ్యానగర్ లోని మా ఇంటి వద్ద నుండి అయోధ్యానగర్ సెంటర్‌కు వెళ్ళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.
సెల్: 7207380252

కిక్కిరిసిన భక్తులతో శైవ ఆలయాలు

కూచిపూడి లో అభిషేకాలు తిలకిస్తున్న భక్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. కూచిపూడి పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు విచ్చేసి కార్తీకదీపం వెలిగించుకుని, శివాభిషేకాలను తిలకించారు. వేకువజామున నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు తరలివచ్చారు. కార్తీక మాసంలో వచ్చిన రెండవ సోమవారం పూర్ణిమ కూడా కలిసి రావడంతో రాత్రి వేళలో కూడా తండోప తండాలుగా విచ్చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో మాజీ ధర్మకర్త కుటుంబ సభ్యులు జ్వాలాతోరణాన్ని నిర్వహించారు. అలాగే సహస్ర దీపారాధన నిర్వహించారు. అగ్రహారీకులు, అర్చకులు వేరువేరుగా అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, అయ్యంకి, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వపాలెం, మొవ్వ,గూడపాడు గ్రామాలలోని శివాలయాలలో ఈ వేడుకలను నిర్వహించారు.

శివనామ స్మరణతో హోరెత్తిన ఆలయాలు

కార్తీకదీపం ఆరాధన చేస్తున్న భక్తులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పవిత్ర కార్తీక మాసంలో రెండవ సోమ వారాన్ని పురస్కరించుకొని దివిసీమలోని పలు శివాల యాలు శివనామ స్మరణతో హెరెత్తాయి. కార్తీక సోమవారం సందర్భంగా వేకువజామునే పెద్ద ఎత్తున భక్తులు శివాలయాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. వేకువ జామునే తరలివచ్చిన మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించడంతో ఆలయాలు దీప కాంతులతో దేదీప్యమానంగా గోచరిస్తున్నాయి. స్థానిక ప్రాచీన శివాలయం రాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయం తో పాటు మండల పరిధిలోని వేకనూరు,దక్షిణ చిరువోలులంక శివాలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుపుకున్నారు.

భక్తిశ్రద్ధలతో రెండవ కార్తీక సోమవారం

దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - గుడివాడ : కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా పలు శివాలయాల్లో మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపారాధనలు చేశారు. సోమవారం స్థానిక శ్రీ భీమేశ్వర ఆలయంలో, చిన్న శివాలయం తదితర దేవాలయాల్లో దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో ఎంతో నిష్టగా ఉంటూ తమ చుట్టు ప్రక్కల ప్రాంతాలు, కుటుంబాలు బాగుండాలనే ఉద్ధేశ్యంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుంది. కార్తీక మాసంలో కుటుంబంలోని పెద్దలు వారి వారీ పిల్లలకు కార్తీక నోములను కూడా అప్పగించటం జరుగుతుంది. పలు కులాలకు సంబంధించిన వారు కార్తీక వనసమారాధనలను నిర్వహించి సమైక్యతను చాటుకుంటారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర, గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తమ తమ గృహాలలో గల పూజా మందిరాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు.కార్తీకమాసంలో వచ్చు సోమవారాలు అత్యంత ప్రాముఖ్యత చెందినవని వీరు భావించటంతో వేకువ జామునే పుణ్య స్నానాదులను పూర్తి చేసుకుని దీపారాధన చేస్తారు. అనంతరం సమీపంలోని శివాలయాన్ని దర్శించి అబిషేకాదులను జరిపించటం ఆనవాయితీగా వస్తోంది. పగతంతా ఉపవాస దీక్షలో పాల్గొని సాయంత్రం తిరిగి దీపారాధన చేస్తారు. కారీక`మాసంలో ప్రతిరోజూ శివుని నిత్యారాధన చేయటం మహిళలకు పరిపాటిగా వస్తోంది.

ఘనంగా స్కౌటు వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర- కంచికచర్ల : స్కౌటు ఉద్యమంలో చేరడం వల్ల క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, స్వీయ అభివృద్ధి సాధ్యపడతాయని కంచికచర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శాఖమూరి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవంను సోమవారం హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్కౌటు విద్యార్థుల సమావేశంలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ స్కౌటు ఉద్యమంలో చేరడం వల్ల క్రమశిక్షణ అలవడి బాధ్యతేయుత పౌరుడిగా తయారయ్యే విధానం తెలుస్తుందన్నారు. స్కౌటు పతాకాన్ని ప్రధానోపాధ్యాయుడు యస్ యస్ ప్రసాద్ ఆవిష్కరించారు. నూతనంగా చేరిన స్కౌట్లను ట్రూపులోనికి ఆహ్వానించారు. ప్రవేశ్ సిలబస్ పూర్తి చేసుకున్న స్కౌట్లచే స్కౌటు ఉపాధ్యాయుడు దారం ప్రసాద్ ప్రతిజ్ఞ చేయించి సభ్యత్వ పతకాలను బహూకరించారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -చల్లపల్లి : రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలైన సంఘటన చల్లపల్లిలో చోటుచేసుకుంది. చల్లపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గొరిపర్తి జగ్గయ్య విధి నిర్వహణలో భాగంగా లక్ష్మీపురం నుండి చల్లపల్లి వైపు ద్విచక్ర ప్రవాహనంపై వస్తుండగా సైక్లిస్టును తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి కింద పడిపోయాడు. కానిస్టేబుల్ కు తలకు, కంటిపై తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్న ఎస్సై సందీప్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ అలి, సచివాలయ మహిళా పోలీస్ మట్టా అనూష లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ఆంధ్ర హాస్పటల్ కు తరలించగా జిల్లా ఎస్పీ పి. జాషువా ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి భరత్ మాతాజీ, చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వైద్య పరీక్షలన్నీ ప్రత్యక్షంగా పరివేక్షిం చారు. పోలీస్ సిబ్బంది వాహనాలలో ప్రయాణించే సమయంలో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, జరిగేది చిన్న ప్రమాదమైన దాని మూల్యం భారీగా చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు.

8నుంచి ఉపాధి హామీ పథకంపై తుది గ్రామసభలు

విశాలాంధ్ర-వీరులపాడు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-2024 ఆర్థిక సంవత్సరమునకు గాను చేపట్టబోవు పనులను గుర్తించుటకు తుది గ్రామసభలను వీరులపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని అరుంధతి దేవి సోమవారం తెలిపారు. ఈ గ్రామ సభలను 8 వ తేదీన వి.అన్నవరం, దొడ్డదేవరపాడు, నందలూరు, తాటిగుమ్మి గ్రామాలలో, 9వ తేదీన బోడవాడ,జమ్మవరం, వెల్లంకి,దాచవరం గ్రామాలలో,10 వ తేదీన కొణతాలపల్లి, గోకరాజుపల్లి,పొన్నవరం,వీరులపాడు గ్రామాలలో,11 వ తేదీన జయంతి,జగన్నాథపురం, పెద్దాపురం, గూడెంమాధవరం గ్రామాలలో,14 వ తేదీన నరసింహారావుపాలెం, జుజ్జూరు, అల్లూరు, చెన్నారావుపాలెం గ్రామాలలో,15 వ తేదీన చట్టన్నవరం చౌటుపల్లి గ్రామాలలో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ సభలకు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది,మేట్లుఉపాధి కూలీలు, వాలంటీర్ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఎంపీడీవో కోరారు.

9 నుంచి జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి

జగనన్న క్రీడా సంబరాలు

బ్రోచర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: పట్టణంలో ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగబోయే జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఇండోర్ స్టేడియంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలు ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగనన్న క్రీడా సంబరాలకు 17 సంవత్సరాలు పైబడిన పురుషులు,స్త్రీలు ఎవరైనా సరే ఉత్సాహంగా ఉన్నవారు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ లాంటి క్రీడలకు పేర్లు నమోదు చేయించుకోవచ్చు అని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలను జిల్లా స్థాయిలోనూ ఆడించి ఆ తర్వాత జిల్లా స్థాయిలో గెలిచిన విజేతలు మరల రాష్ట్రస్థాయిలోనూ ఆడించి చివరకు డిసెంబర్ 21వ తేదీన మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆరోజు రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలకు 50 లక్షల రూపాయలు ప్రైజ్ మనీని కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. కావున క్రీడల్లో ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఎవరైనా ఉంటే జగనన్న క్రీడా సంబరాలు మండల ఇంచార్జ్ శ్రీనివాస్ 7013419902, గంటా వెంకటేశ్వర్లు 9948225132 లను సంప్రదించవచ్చునని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ మధురానగర్ శాఖను తరలించవద్దు

-మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి

విశాలాంధ్ర-విజయవాడ:మధురానగర్ లోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌ని మాచవరం బ్రాంచ్‌లో విలీనం చెయ్యవద్దని మాజీ కార్పొరేటర్ పిల్లి.లక్ష్మీతులసి డిమాండ్ చేశారు. బ్యాంక్ విలీనాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం మధురానగర్ బ్రాంచి ముందు ఖాతాదారులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ రాజేష్ కుమార్‌ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా ఉన్న 2008 సంవత్సరంలో బ్యాంక్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆదే ఏడాది బ్రాంచ్ ఏర్పాటు చేయించటం జరిగిందని తెలిపారు. ఈ బ్రాంచ్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు లాభాల బాటలో ఉందన్నారు. మాచవరం బ్రాంచ్‌లో విలీనం చేస్తే 25000 మంది శాతాదారులు, 500 మంది పెన్షనర్లు, 200 మంది ద్వారా గ్రూప్ మహిళలు, 200 వందల లాకర్ల ఖాతాదారులు, ప్రతిరోజు బ్యాంకు వచ్చే 500 మంది శాతాదారులు సుమారు 3 కిలో మీటర్ల ఉన్న బ్రాంచికి వెళ్ళాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. వెంటనే ఈ విషయం బ్రాంచ్ మేనేజర్ బ్యాంక్ ఉన్నతాధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్ళగా, హుటాహుటిన బ్యాంక్‌హెడ్ ఆఫీస్ నుండి డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ మధురానగర్ బ్రాంచ్‌కు విచ్చేశారు. అనంతరం లక్ష్మీ తులసి డిప్యూటీ జనరల్ మేనేజర్‌తో మాట్లాడుతూ ఈ బ్యాంక్ ప్రారంభం నుండి ఈనాటి వరకు లాభాల బాటలో ఉందని, 40 కోట్లు డిపాజిట్లు, 28 కోట్లు బంగారు ఆభరణాల మీద ఋణాలు, ద్వాక్రా గ్రూపులకు, వ్యాపారస్తులకు, స్వయంఉపాధికి, హౌసింగ్‌కు అన్ని కలసి రూ. 30 కోట్ల ఋణాలు ఇచ్చిందని చెప్పారు. ప్రతిరోజూ బ్యాంక్ లావాదేవీల నిమిత్తం 500 మంది వస్తుంటారని బ్యాంక్ దినాభివృద్ధి చెందుతూ 100కోట్ల రూపాయల లావాదేవీలు చేస్తూ లాభాల బాటలో ఉందని వివరించారు. ఈ డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పివిఎల్ఎన్ రాజు, ఖాతాదారులు మలిశెట్టి బాలవర్ధనరావు, గౌతమ్ ప్రసాద్, వెంకన్న,, రఘు, నంబూరి కృష్ణ, రవి, పుచ్చా.పవన్ కుమార్, కిరణ్, మంజులతో పాటు పలువురు మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలో రజకుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని శాసనమండలిలో ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి అన్నారు. రజక చైతన్య పోరాట సమితికన్వీనర్ అన్నవరపునాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మగౌరవ దీక్షలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. విజయవాడ ధర్నా చౌక్‌లో రెండవ రోజు సోమవారం జరిగిన ఈ దీక్షను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు జీవన స్థితిగతులు దారుణంగా ఉన్నాయని చెప్పారు. న్యాయమైన వారి డిమాండ్‌లను పరిష్కరించేందుకు తన వంతు బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. రజకులకు సంఘీభావం తెలిపిన వారిలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ.లక్ష్మీనారాయణ ఉన్నారు. ఈ ధర్నాలో గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నాగరాజు,ఉకోటి శేషగిరిరావు, జేటి.రాజేంద్రప్రసాద్, కందకట్ల శ్రీనివాసరావు, కుందేటి వెంకటేశ్వరరావు, పోలుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వతహాగా తమ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర- విజయవాడ : విద్యార్థులు స్వతహ్యాగా తమ విశ్వాసాన్ని పెం పొందిం చుకోవాలని ఐఇఎల్‌టీఎస్ ట్రైనర్ ఫ్యూరోన్ ఏజంల్ మాతంగి అన్నారు. శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ఆంగ్ల విభాగం వారు ఏర్పాటు చేసిన 'స్కిల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై ఏర్పాటు చేసిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావ ప్రకటన సాధారణంగా ఆలోచనలు, అభిప్రాయాలను తెలియజేయటం, పంచుకోవటం, ప్రసంగించటం, వ్రాత, సంజ్ఞ ద్వారా తెలియజేయవచ్చన్నారు. కమ్యూనికేషన్ స్కిల్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. మొదటగా వినికిడి, మాట్లాడటం, చదవటం, వ్రాయటం అనేనైపుణ్యాలను పెంపొందించుకోవాలని చెప్పారు. జీవన నైపుణాల్యను, ఎదుటి వారితో ఎలా ఉండాలని, ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను అన్ని రంగాల్లో పెంపొందించుకోటం ద్వారా వారి వ్యక్తిగత సామర్థ్యాలు భవిష్యత్తులో కూడా అభివృద్ధి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. కల్పన, ఆంగ్ల విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ ఎం.సరళాదేవి తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'కు 7 అర్జీలు

విశాలాంధ్ర-గంపలగూడెం : తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం నాడు ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు మండల తహసిల్దార్ జి బాలకృష్ణ అంటే తెలిపారు. పెద్ద కొమీర నుండి వికలాంగుల పింఛన్ కొరకు1, కొత్తపల్లి నుండి రోడ్డు ఆక్రమణ గురించి 1, దుందిరాలపాడు నుండి పొలము ఆన్లైన్ చేయుట కొరకు1 ,మేదూరు నుండి భూ అక్రమ గురించి1, గంపలగూడెం నుండి చెట్లు అడ్డంగా ఉన్నాయి అని1, జింకల పాలెం నుండి రేషన్ కార్డు కావాలని 1, గంపలగూడెం మండల డప్పు కళాకారుల సంఘానికి డప్పులు, యూనిఫారం కావాలని 1 మొత్తం 7 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

విశాలాంధ్ర- పెడన :ఇంటి నుండి బయటకు వెళ్లిన భర్త తిరిగి ఇంటికి రాలేదని భార్య పెడన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై రవిచంద్ర కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో రామలక్ష్మీ వీవర్స్ కాలనీ 22వ వార్డుకు చెందిన జింక వెంకటసుబ్బయ్య (58) ఇంట్లో నుంచి అక్టోబర్ 30వ తేదీన బయటకు వెళ్లాడు. ఎప్పుడు బయటకు వెళ్ళిన తిరిగి ఇంటికి వచ్చేవాడు. అటువంటి వ్యక్తి ఇంటికి రాకపోవడంతో పరిసర ప్రాంతాల్లోనూ, బంధువుల వద్ద విచారణ చేసిన ఫలితం లేకపోయింది. ఈ మేరకు వెంకటసుబ్బయ్య భార్య సాయి కుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

'శ్రావణ్ కుమార్ వల్ల క్రైస్తవ సమాజానికి ఓరిగేదేమి లేదు'

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : క్రైస్తవ జనోద్ధరణ పేరుతొ రాజకీయాలు చెస్తున్న జడ శ్రావణ్ కుమార్ లాంటి వారి వల్ల క్రిస్టియన్ కమ్యూనిటీకి మేలు జరగడం బదులు నష్టమే జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జై భీమ్ భారత్ పార్టీ అంటూ ముందుకు వచ్చి క్రైస్తవులకు ఏదో మేలు చేస్తానని మభ్య పెట్టడం చాలా హాస్యాస్పదమన్నారు.

జి.కొండూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం :ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా రూరల్ పరిధిలోని జి.కొండూరు పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు, భాదితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకొని, వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, నేరములు వున్నట్లు అయిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని సూచించారు. నాటు సారాయి తయారి, రవాణా, వినియోగం పై నిఘా పెట్టి, నిర్దిష్ట కార్యాచరణ ద్వారా వాటిని అరికట్టాలని సూచించారు. జూదాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు. రాత్రి సమయంలో గస్తీ పెంచి, దొంగతనాలు జరగకుండా నిరోధించాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని తెలిపినారు. పోలీస్ సిబ్బంది, అధికారులు అందరూ క్రమశిక్షణతో మెలిగి అవినీతికి తావు లేకుండా కష్టపడి పనిచేయాలని, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేసారు.

సకాలంలోనే ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశాం

- ఏపీ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఇటీవల పాఠ్య పుస్తకాల ముద్రణ, సరఫరాకు సంబంధించి వచ్చిన కథనాలు సత్యదూరమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.సూర్యనారాయణ, కె.మధుసూధనరెడ్డి అన్నారు. నగరంలోని టిక్కిల్ రోడ్డులో ఉన్న ఓ హెూటల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ, మధుసూధనరెడ్డి మాట్లాడుతూ అధికారుల సహకారంతో వారి పర్యవేక్షణలో ముద్రణ, సరఫరా పక్క రాష్ట్రాల కంటే ముందుగానే పాఠశాల విద్యార్థులకు అందజేశామన్నారు. అదేవిధంగా 2022-23 సంవత్సరానికిగాను ప్రభుత్వమే పేపర్ పంపిణీ చేసి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్ళ పుస్తకాల ముద్రణ చేయించి అతి తక్కువ ధరకే విద్యార్థులకు కూడా సరఫరా చేసినట్లు చెప్పారు. విద్యార్థుల పాఠ్య పుస్తకాల కొనుగోలు అంశంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గతంలో పుస్తకాల ముద్రణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరిగేదని దానిని జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళడంతో ఫలితంగా స్థానిక ఎం,ఎస్.ఎం.ఈ.లకు ఆర్థికంగా పెనుభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా రాష్ట్ర జీడీపీపైన కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలన చేసి రాష్ట్ర వ్యాప్తంగా ముద్రణ జరిగేలా అధికారులకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. సెకండ్ సెమిష్టర్ పాఠ్య పుస్తకాలు సకాలంలోనే అందించామని తెలిపారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బీమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మైనేని సత్యనారాయణ, జాయింట్ సెక్రటరి జాస్తి నాగేశ్వరరావు, కోశాధికారి బి.ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీక్లబ్ వార్షికోత్సవం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట వాసవీక్లబ్ వార్షికోత్సవం వాసవీ ఐకాన్ పేరుతో సోమవారం నిర్వహిం చారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం గత నాలుగు సంవత్సరాలుగా సేవలందించిన రీజనల్ చైర్‌పర్సన్ గంధం శైలజను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఉపాధ్యక్షులు డా.ఎస్ఎస్. సుధారాణి, జిల్లా ప్రముఖులు కొత్తగుండ్ల ప్రభాకరరావు, గద్దం పవన్‌కుమార్, కేవీ.నాగేశ్వరరావు, దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పెడన : గత ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల ఏదో రకమైన వంక పెట్టి వారికి ఆ ఫలాలు దక్క కుండా ఎలా కత్తిరించాలనా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులైన అన్వేషించి మరి లబ్ది చేకూర్చుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పెడన పురపాలక సంఘంలో సోమవారం రెండవ సచివాలయం పరిధిలోని 5 6 7 వార్డులలో విస్తృతంగా పర్యటించారు . 5 వార్డులో అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక ఉర్దూ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టో ఒక రూపొందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని 98% పూర్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన పురపాలక సంఘ చైర్పర్సన్ బళ్ళ. జోష్నారాణి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, ఆరవటి కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యుం, (బాబూలాల్) 3 వార్డ్ కౌన్సిలర్ బళ్ళ.గంగయ్య ,4. వార్డ్ కౌన్సిలర్ రహే తున్నిసా, పెడన తహసిల్దార్ పే. మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ మల్లవరపు అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బందారు మల్లికార్జున రావు, ఆహార సలహా కమిటీ చైర్మన్ హనీఫ్ ఖాన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దావు బైరవలింగం, ఎండి హఫీజ్, కో ఆప్షన్ నెంబర్లు మున్నా, వీరంకి నరసింహారావు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జగనన్న క్రీడాసంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన 50 లక్షల ప్రైజ్‌మనీతో నాలుగు క్రీడాంశాలలో పోటీల నిర్వహణ పోస్టర్‌ను జిల్లా కలక్టరేట్‌లో కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు. క్రికెట్ (పురుషులు) , బాడ్మిటన్, వాలీబాల్ కబడ్డీ క్రీడాంశాలలో 18 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలకు ఈ నెల 9వ తేదీన ఎంపకిలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికారసంస్థ సియిఓ యు.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9వ తేది ఉదయం 9 గంటలకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నియోజక వర్గం స్థాయి ఎంపికలు హాజరవ్వాలన్నారు. క్రీడాకారులు ఆధారకార్డ్ జిరాక్స్ కాపీతో ఎంపికలకు హాజరుకావాలన్నారు. నియోజక వర్గంలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పోటీపడతారన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందినా విజేతలకు డిసెంబర్ 21వ తేదీన ప్రైజ్ మనీ అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ నుకోర్ అజయ్‌కుమార్, డిఆర్‌వో ఎమ్.మోహన్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికారసంస్థ చీఫ్ కోచ్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలు త్వరగా పరిష్కరించాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్పందన లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యలు సత్వర పరిష్కారం నిమిత్తం సోమవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కోను సమస్యలపై వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పునరావృతం కాకుండా వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో ప్రధానంగా పట్టణ ప్రణాళిక-11, ఇంజనీరింగ్-10, పబ్లిక్ హెల్త్-1, యుసీడీ-6, రెవిన్యూ-1 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటితో పాటు నగరలోని మూడు సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కమిషనర్‌లు నిర్వహించిన స్పందనలో పబ్లిక్ హెల్త్, రెవిన్యూ, ఇంజనీరింగ్; పట్టణ ప్రణాళిక, ఉద్యానవనం విభాగాలకు చెందిన మరో పది అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు ఎం.శ్యామల, కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, యూసీడీ పీవో శకుంతల, డిప్యూటీ కమిషనర్ డి.వెంకటలక్ష్మి, జాయింట్ డైరెక్టర్(అమృత్) డాక్టర్ కె.బి.ఎన్.ఎస్ లతా, సిటీ ప్లానర్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నదిని దాటుతూ 3 కిమీ అవార ఈత యానం

విశాలాంధ్ర-విజయవాడ : కార్తీక మాసాన ఆహ్లాదకర చల్లని వేకువలో పలువురు అవార ఈతగాళ్ళు, చిన్నారులు కృష్ణానదిని అడ్డంగా ఈదారు. ఇటీవల నదిలో రైలు వంతెనల వద్ద తాడేపల్లి - మంగళగిరి మున్సిపాలిటీ వ్యర్థాలను నేరుగా నదీ తీరానికి, నదిలోకి తరలించి కాలుష్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ ఈ విన్యాసం చేపట్టారు. ఈతగాళ్ల స్వయంగా శ్రమదానం చేసి నాటి, పెంచి పోషించిన కోవిడ్ ఈత ఫలవనాల మీదుగా ఈత సాగింది. మహిళా- చిన్నారులు ఈత శిక్షకురాలు శకుంతలాదేవి పర్యవేక్షణలో పూర్తి చేసిన రాధిక, సుదర్శన్, పంకజ్ కుమార్, రమేష్, నందకిషోర్, సంధ్య చిన్నారులు కొండిన్య వైష్ణవి లౌక్య పాల్గొన్నారు. ప్రతి ఆదివారం జరుగు చిన్నారుల ప్రకృతిలో ఈత శిక్షణ ప్రాణరక్షణ అవగాహన శిబిరంలో పాల్గొన ఆసక్తి గలవారు 9494126812 నంబరు యందు నమోదు చేసుకొనవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

'పవన్‌ను విమర్శించే స్థాయి జోగి రమేష్‌కు లేదు'

విశాలాంధ్ర - గూడూరు: పవన్ కళ్యాణ్ పై మంత్రి జోగి.రమేష్ విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందని పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ధ్వజమెత్తారు.

గూడూరు మండలం శారద పేటలోని జనసేన పార్టీ నాయకులు కనపర్తి, వెంకన్న ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో సమ్మెట. బాబు మాట్లాడుతూ పెడన నియోజకవర్గం లోని ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారని దాల్వ పంటకు వరి సాగుకు అనుమతులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం అవటం వలన సార్వాపంట వేసిన తరువాత దాల్వా పంట ఉప్పు నేలపై సారవంతం పెరిగి సాగుకు పనికిరాకుండా పోతుందని దానివల్ల రైతులు నష్టపోతారన్నారు. కాబట్టి ధాల్వాకు అనుమతి ఇవ్వాల్సిందే అని మంత్రి జోగు రమేష్ ని జిల్లా కలెక్టర్ ను సంబంధిత అధికారులను కోరారు.

గూడూరు జడ్పీ పాఠశాలలో కాంట్రాక్టర్లు మాయాజాలం:

కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై లక్షల్లో స్వాహా చేశారని, నిర్మించని తరగతి గదులకు బిల్లులు పెట్టారని, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పేరుట నకిలీ లేఖను సృష్టించారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదని అధికార పార్టీ నాయకులే వ్యాఖ్యానించటం గమనించదగ్గ అంశం. అక్రమాలు తేల్చే వరకు ఈ విషయం వదిలిపెట్టేది లేదని జనసేన నాయకులు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బట్టు .లీలా కనకదుర్గ, బత్తిన .హరి రామ్, పన్నెంనేని. శ్రీనివాస్ రావు, వుచ. వెంకయ్య, చీరల. నవీన్ కృష్ణ, కనపర్తి వెంకన్న, శిరం. సంతోష్, గల్లా. హరీష్, రామకృష్ణ గణపతి ,చిన్ని, శివ, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.